ప్రజాశక్తి
బుధవారం 17 ఏప్రిల్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సిఎంపై దాడి కేసు విచారణలో పురోగతి

- ప్రధాన నిందితుడి గుర్తింపు ?
- పోలీసుల అదుపులో ఐదుగురు యువకులు !
- సిసిఎస్ పిఎస్‌కు తరలించి విచారణ
- పుట్‌పాత్ టైల్స్ రాయిని ఉపయోగించినట్లు నిర్ధారణ

తీవ్ర సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడి సంఘటన దర్యాప్తులో విజయవాడ పోలీసులు పురోగతి సాధించినట్లు తెలిసింది. ఈఘటనలో ప్రధాన నిందితుడితోపాటు మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో విచారిస్తున్నట్లు తెలిసింది. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ వడ్డెర కాలనీకి చెందిన వేముల సతీష్‌కుమార్ (సత్తి) ప్రధాన నిందితుడిగా భావిస్తున్నారు. పుట్‌పాత్‌కు వినియోగించే టైల్స్ రాయిని జేబులో వేసుకుని వచ్చి సిఎం జగన్‌పై బలంగా విసిరినట్లు తెలిసింది. ఈ ఘటనలో సతీష్‌తోపాటు అదే కాలనీకి చెందిన చిన్న, దుర్గారావు, సంతోష్, ఆకాష్‌లను కూడా పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

(పూర్తి వివరాలు మెయిన్ పేజీలో)

నేడు కృష్ణాలో ప్రజాగళం

పెడన, బందరులో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పర్యటన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం కృష్ణాజిల్లాలో పర్యటించనున్నారు. నేతలిద్దరూ మధ్యాహ్నం మూడు గంటలకు హెలీకాప్టర్లో పెడన చేరుకుంటారు. తొలుత అక్కడ జరిగే టిడిపి ప్రజాగళం సభలో పాల్గొంటారు. అనంతరం మచిలీపట్నం చల్లరస్తా సెంటర్లలో జరిగే సభలో పాల్గొంటారు. ఆయా ప్రాంతాల్లో సభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయినట్లు మచిలీపట్నం జనసేన అభ్యర్థి, ఎంపి వి.బాలశౌరి, టిడిపి పెడన, మచిలీపట్నం అభ్యర్థులు కాగిత కృష్ణప్రసాద్, కొల్లు రవీంద్ర తెలిపారు.



రేపటి నుంచి నామినేషన్లు

ఆర్వో కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఎన్నికల్లో అత్యంత కీలకమైన నామినేషన్ల ఘట్టం దగ్గరపడింది. నామినేషన్ల స్వీకరణకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఈనెల 18వ తేదీ గురువారం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలవుతుంది. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు అధికారిక సెలవు రోజులు మినహా మిగిలిన రోజుల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన ఆర్వో కేంద్రాల్లో ఎక్కడికక్కడ నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నేపథ్యంలోనే ఆర్వో కేంద్రాల్లో సహాయం అందించేందుకు ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్లు స్వీకరించే ప్రాంతాల్లో అభ్యర్థులకు హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు. మచిలీపట్నం పార్లమెంట్‌కు సంబంధించి జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులో డిప్యూటీ తహాశీల్దార్లు పి.వి.నరసింహారావు, ఎం.ఆర్‌బేగ్‌లను నియమించారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్న కొందరు అభ్యర్థులు హెల్ప్‌డెస్కుల సాయం కోరుతున్నారు. పార్లమెంట్‌కు 2ఎ, అసెంబ్లీకి 2 బి పత్రాలతోపాటు అఫిడవిట్ ఫాం 26, 2ఇంటూ 2.5 సెంటీమీటర్లు ఉండే ఫొటోలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఫారాలు ఎలా పూర్తి చేయాలి, పోటీ చేసే అభ్యర్థుల తాలూకా ఓటరు జాబితాలో సీరియల్ నంబర్లను ఈ హెల్ప్‌డెస్కుల్లో తెలియజేస్తారు. పార్లమెంట్ నామినేషన్ సమర్పించే సమయంలో జనరల్ కేటగిరికీ చెందిన వ్యక్తి రూ.25 వేలు, ఎస్‌సి, ఎస్‌టి కేటగిరీకి చెందిన వ్యక్తులు రూ. 12,500 డిపాజిట్ చెల్లించాలి. ఎస్‌సి, ఎస్‌టిలు కుల ధృవీకరణ పత్రాలను సమర్పించాలి.

కృష్ణా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్

నామినేషన్లు స్వీకరించే అధికారులు వీరే

మచిలీపట్నం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ, అదే అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా మచిలీపట్నం ఆర్డీవో ఎం.వాణి, అవనిగడ్డకు గుడివాడ మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, పెడనకు ముడ వైస్ చైర్మన్ పి.వెంకటరమణ, పామర్రుకు కెఆర్‌సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడకు ఆర్‌డిఒ పి.పద్మావతి, గన్నవరంనకు జెసి గీతాంజలీ శర్మ ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరిస్తారు.

నామినేషన్, అఫిడవిట్ సమర్పణలో జాగ్రత్త వహించాలి : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ లోక్‌సభ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. కలెక్టర్ డిల్లీరావు మంగళవారం తన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సెలవు దినాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయా ఆర్‌వోల కార్యాలయాల్లోనూ, పార్లమెంటు స్థానానికి (మిగతా 2లో)

ఎన్‌టిఆర్ కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డికి వివరించారు. రాష్ట్ర సచివాలయం నుండి మంగళవారం వేసవిలో తాగునీటి సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డి సమీక్షించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపుతున్నామని వేసవిలో ఎటువంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. నీటి నిల్వలను ఆదారం చేసుకుని వేసవిలో త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కున్నామన్నారు. శివారు గ్రామ ఆవాసాలలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన నీటి సంరక్షణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. పనులు జరుగుతున్న ప్రదేశాలలో కూలీలకు షెడ్స్, త్రాగునీరు వంటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 6 గంటల నుండి11 గంటలలోపుగా పనులను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ డిల్లీరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డికి వివరించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి జె. సునీత, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్‌ఇ డి.వి. రమణ, సంబంధిత అధికారులు ఉన్నారు.

బాలికపై సామూహిక అత్యాచారం

వార్త మెయిన్‌లో

19న సిహెచ్.బాబూరావు నామినేషన్

సింగ్‌నగర్ పైపుల రోడ్డు నుంచి ప్రదర్శన

ధర్నా చౌక్‌లో సభ

హాజరుకానున్న ఇండియా వేదిక నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : ఇండియా వేదిక బలపరచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు ఈనెల 19వ తేదీన నామినేషన్ వేస్తారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు సింగ్‌నగర్ పైపుల రోడ్డు నుంచి ప్రదర్శన, మధ్యాహ్నం 12.30 గంటలకు అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్‌లో సభ ఉంటుంది. ఈ సభలో సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు, రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కాంగ్రెస్ ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు నరహరిశెట్టి నరసింహారావు, ఆపార్టీ మాజీ అధ్యక్షులు వి.గురునాధం, లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు డి.హరినాథ్, ఆప్ నాయకులు ఫణిరాజ్,

తీర్పు-2024

ముగ్గురు మంత్రులను ఇచ్చిన మైలవరం

అత్యధికంగా ఐదుసార్లు గెలిచిన చనుమోలు వెంకట్రావు

మధ్య పేజీలో

బాలోత్సవ్ ఆధ్వర్యంలో కథలు, పాటలు, డాన్సుల్లో వేసవి శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పిల్లలలో సజనాత్మకత వెలికి తీసేందుకు గాను అమరావతి బాలోత్సవ్ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి మే 19 వ తేదీ వరకు వేసవి ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బాలోత్సవ్ అధ్యక్షులు రామరాజు తెలిపారు. వేసవి శిక్షణా తరగతులకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం బాలోత్సవ్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు బాలత్సవ్ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. కథలు, పాటలు, డ్యాన్స్, చిత్రలేఖనం, డ్రామా వంటి వాటిల్లో శిక్షణ. ఉంటుందని తెలిపారు. 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన వచ్చని తెలిపారు. డ్యాన్స్‌కు సంబంధించి ఇంటర్, డిగ్రీ విద్యార్థులు కూడా హాజరుకావచ్చని తెలిపారు. వివరాలకు గవర్నరుపేటలోని బాలోత్సవ్ కార్యాలయంలో సంప్రదించవచ్చు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బాధ్యులు జి.నారాయణ, యు.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

22 నుండి ఎంబి.విజ్ఞాన కేంద్రంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 22వ తేదీ నుండి ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు నెల రోజులపాటు ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు నిర్వహించనున్నట్లు ఎంబివికె కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ యువి.రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీషు బోధనలో 20 ఏళ్ల అనుభవంతోపాటు అనేక కార్పొరేట్ కంపెనీల్లో సదస్సులు నిర్వహించిన పాగోలు రాజు ఈ క్లాసులను బోధిస్తారని తెలిపారు. ప్రొజెక్టర్ ద్వారా స్మార్ట్ క్లాసెస్, ఆధునిక పద్ధతులలో సులభతరంగా బోధన, ఇంగ్లీషును సులువుగా నేర్పించడమే కాకుండా క్లాసులో ప్రతిరోజూ ఇంగ్లీషులో మాట్లాడటం సాధన చేయిస్తారని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు రాసిన, ఇంటర్, డిగ్రీ, టెక్నికల్, ప్రొఫెషనల్ విద్యార్థులు, ఉద్యోగస్థులు, గృహిణులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈక్లాసులు గవర్నర్‌పేట, రాఘవయ్య పార్కువద్ద, ఆకులవారివీధిలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతాయని తెలిపారు. ఆసక్తి కలవారు ఈనెల 21వ తేదీలోగా తమ కార్యాలయంలో గాని, 0866 2578044, 94900 98408 నెంబర్లలోగానీ సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని రామరాజు విజ్ఞప్తి చేశారు.

మొబైల్ కోర్టులో పలువురికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ 3 కార్యాలయంలో జరిగిన మొబైల్ కోర్టులో 33 కేసులు నమోదు అయ్యాయి. ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి బి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఉదయం రోడ్డుపైన చెత్త వేసినందుకు, లైసెన్సు లేకుండా వ్యాపారం చేసినందుకు, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినందుకు సర్కిల్-3 పరిధిలో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 33 కేసులపై విచారణ జరిపి రూ.19350. జరిమానా విధించారు.ఒకసారి జరిమానా విధించాక రెండోసారి కూడా ఆ తప్పు చేస్తే కఠినంగా చర్యలు తీసుకొని లైసెన్స్ కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు.

నామినేషన్, అఫిడవిట్ సమర్పణలో జాగ్రత్త వహించాలి : కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్‌లోని ఆర్‌వో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు వివరించారు. అభ్యర్థితో కలుపుకొని మొత్తం ఐదుగురికి మాత్రమే ఆర్‌వో ఛాంబర్‌లోకి అనుమతి ఉంటుందన్నారు. ఈనెల 26న నామినేషన్ల స్క్రుటినీ ఉంటుందని, ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. ఆ తర్వాత పోటీలో నిలిచిన అభ్యర్థులను ఫారం-7ఏ ద్వారా ప్రకటిస్తామన్నారు. జాతీయ, రాష్ట్రీయ గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలు, ఇతరులను పరిగణనలోకి తీసుకొని తెలుగు అక్షర క్రమంతో బ్యాలెట్‌లో అభ్యర్థుల పేర్లను ఉంచనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి రూ.25 వేలు, అసెంబ్లీ అభ్యర్థి రూ. 10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని, ఎస్‌సి, ఎస్‌టిలు 50 శాతం చేస్తే సరిపోతుందని తెలిపారు.

అఫిడవిట్ (ఫారం 26) చాలా కీలకం

ఫారం 26 అఫిడవిట్ కూడా చాలా కీలకమని.. దీని సమర్పణలో జాగ్రత్త వహించాలని కలెక్టర్ ఢిల్లీరావు సూచించారు. పాన్ వివరాలు, ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు స్థితి, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, నేరారోపణ కేసులు, చర, స్థిరాస్తుల తదితర వివరాలను పొందుపరచాలని పేర్కొన్నారు. లోక్‌సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసనసభ అభ్యర్థి రూ.40 లక్షల వరకు వ్యయం చేసేందుకు అనుమతి ఉందని తెలిపారు. నామినేషన్ దగ్గరి నుంచి వ్యయ నమోదు జరుగుతుందని వివరించారు. అభ్యర్థి నిర్వహించాల్సిన రోజువారీ ఖాతాలు, నగదు రిజిస్టర్, బ్యాంకు లావాదేవీల రిజిస్టర్‌ను నామినేషన్ సమయంలో అభ్యర్థికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుంచి మే 11 వరకు మూడు సందర్భాల్లో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రముఖ వార్తా పత్రికలు, ఛానల్‌లో క్రిమినల్ యాంటిసిడెంట్స్‌ను పబ్లిష్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు బి.కిరణ్, కె.పరమేశ్వరరావు, డివి.కృష్ణ, కె.వెంకటేష్, షేక్ అబ్దుల్ సత్తార్, వై.రామయ్య, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రేపు సిహెచ్.బాబూరావు నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి సిహెచ్.బాబూరావు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఇండియా వేదిక పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆపార్టీ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు కోరారు.

FEDERAL BANK
YOUR PERFECT BANKING PARTNER

గోల్డ్ అప్రైజర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

విజయవాడ నగరంలోని తులసీనగర్‌లో ఉన్న ఫెడరల్ బ్యాంక్, కానూరు శాఖలో గోల్డ్ అప్రైజర్ నియమానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దరఖాస్తుదారులు నగరానికి చెందినవారై ఉండాలి. విశ్వబ్రాహ్మణ అయి ఉండాలి. బంగారు ఆభరణాల తయారీ, అప్రైజింగ్‌లో కనీసం 2 సం॥రాల అనుభవం ఉండాలి. కనీస విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణ ఉండాలి. ఈ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈనెల 20-4-2024 లోగా బ్యాంక్ శాఖ అధికారులను సంప్రదించాలని బ్యాంకు అధికారులు తెలిపారు.

సం/- **బ్యాంక్ మేనేజర్**
ఫెడరల్ బ్యాంక్, కానూరు బ్రాంచి

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
AS : 172/2014

Between :
Byraju Satyanarayana Raju .... Appellant
And
Smt. Korakani Chandra Kumari
@ Kumari (died) and others
.... Respondents

Res:11 : Korakani Balaji S/o Korakani Lakshmana Rao, R/o D.No. 4-3/2-4, Shaik Valli Street, Chittinagar, Vijayawada, NTR District,

Res :12 : Gunji Madhavi W/o Gunji Surendra D/o K.Lakshmana Rao, R/o Plot No. 2883, New RajaRajeswari peta, Vijayawada.

పై అప్పీల్ పిటీషన్స్‌లో మీరు రెస్పాండెంట్స్ 11, 12 గా ఉన్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకొనకకాలయాపన చేయుచున్నందువలన సదరు పిటీషన్లు మీ హాజరు నిమిత్తం ది. 7-5-2024 వాయిదా వున్నదని తెలియజేయటం జరిగింది. ఆ రోజు మీరు ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు హాజరు అయి మీ సంజాయిషీ తెలియజేయగలరు. లేనిపక్షంలో సదరు మీ పిటీషన్లు మీ పరోక్షంగా తీర్మానం జరుగునని తెలియజేయటం అయినది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది : 7-5-2024

P.Lakshmikanth,
I.Vijaya Durga,
Advocates,
Bhavanipuram, Vijayawada-12.
Cell : 9985158290, 9292006073

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జివారి కోర్టు, విజయవాడ.
ఐ.ఎ. నెం. 488/2023 ఇన్ ఓ.యస్. నెం. 272/2013

బిట్వీన్ :
1) ఒరుగంటి రవీంద్రబాబు
2) పర్వతం వెంకట ఉమామహేశ్వరరెడ్డి ... పిటీషనర్స్
మరియు
1) గుగ్గిలం చక్రధరరావు వగైరాలు ... రెస్పాండెంట్స్

టు :
ఆర్32) షేక్ ఆయేషాబేగం, భర్త : షేక్ అహ్మద్ అలీ, తండ్రి (లేటు) షేక్ అబిదున్నిసాబేగం, ముస్లిమ్, ఆర్/ఓ డి.నెం. 76-7-1/ఎ, రంగూన్ సాహెబ్ వీధి, భవానీపురం, విజయవాడ.
ఆర్33) షేక్ అభిలాబేగం, భర్త షేక్ అహ్మద్, తండ్రి (లేటు) షేక్ అబిదున్నిసాబేగం, ముస్లిమ్, ఆర్/ఓ డి.నెం. 76-7-1/ఎ, రంగూన్ సాహెబ్ వీధి, భవానీపురం, విజయవాడ. ..... రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం ది. 30-4-2024వ తేదీకి వాయిదా అయివున్నది. దరిమిలా పై కోర్టులో పై తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు అయిన రెస్పాండెంట్లు 32, 33 వార్లు. స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరు కాగలరు. మీ తరపున ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు ఈ పిటీషన్‌పై తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 30-4-2024

ఇట్లు
టి.భైర్రాజు,
విజయవాడ. **సత్యనారాయణపురం,**
ది.12-4-2024 **విజయవాడ-11.**

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 77 OF 2022

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, .Age: 38 Years, Occ: Foreman Of above,
...DISPUTANT

VERSUS

Mr. Pinniti Shyam Prasad, & 7 Others

To

Opponent No.1. Pinniti Shyam Prasad, S/O. Rama Rao, Age: 29 years, OCC: Seetharama Jewellery Shop at Vengannapalem, R/ O.H.No.13-60, Rajupeta Village, Thiruvuru Mandal, Krishna District.

Opponent No.2. Pinniiti Naresh, S/ O. Rama Rao, Age: 30 years, OCC: Software Employee at Bengaluru, R/ O.H.No.13-60, Rajupeta Village, Thiruvuru Mandal, Krishna District.
...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.1,58,947=00** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-04-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 92 OF 2022

M/s. Kapil Chits (Kosta) Private Limited, D.NO.2-3-117, Ist Floor, Near Rajiv Gandhi Statue, Gandhichowk, Khammam Town & District, Represented by its Foreman, CH.Thirupathi Rao, S/o. Venkateswarlu, Age: 34 years, Occ: Foreman Of above.
...DISPUTANT

VERSUS

Mr. Meesala Raja, & 6 Others

To

Opponent No.3. Deta Ravi Kumar, S/ O. Jacob, Age: 57 years, OCC: Manager, Tanuku Muncipality,R/ O.H.No.18-5-15, Main Road, Venkateswara Temple, Tanuku, West Godavari District.

Opponent No.4. Parangi Srimmanna rayana, S/O. Purna Chandra Rao, Age: 56 years, OCC: Sr. Asst.Nadigama Nagara panchayath, R/O.H.No.3-279/1, Ramalayam Street, Jaggayapeta, Krishna District.

Opponent No.6. Karuppaiah Bala Murugan, S/O. Karuppaiah Azhagan, Age: 33 years, OCC: Civil Engineer, the RANCO Cements Ltd, R/O.Q.No.E-22, KSR Nagar, RCL Colony, Jayanthipuram, Jaggaiahpeta, Krishna District.
....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 25,138/-** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-04-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

సర్టిఫికెట్లు పోయినవి

వీరులపాడు మండలం, వీరులపాడు గ్రామానికి చెందిన చాట్ల నాగేశ్వరరావు (తండ్రి) కోటేశ్వరరావు చెందిన సర్టిఫికెట్లు పోయినవి. 1996 వ సంవత్సరంలో సెకండరీ స్కూల్ ఎడ్యుకేషన్ జారీ పదవ తరగతి మార్కుల లిస్ట్ నెం **M 132108** గల మార్కుల లిస్ట్, 2010 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పారా మెడికల్ బోర్డ్ జారీ చేసిన డియంఎల్టీ మార్కుల లిస్ట్, టీసీ,ఇతర సర్టిఫికెట్ల పోయినవి. ది.10.04.2024 వ తేదీన సర్టిఫికెట్లు జిరాక్స్ తీయుంచేందుకు ఇంటి వద్ద నుండి బైక్ పై జిరాక్స్ షాపు వద్దకు వస్తుండగా మార్గమధ్యలో బైక్ ట్యాంక్ కవర్లో ఉంచిన సర్టిఫికెట్లు బ్యాగు పోయినది. పై పేరుతో గల సర్టిఫికెట్లు ఎవరికైనా దొరికితే 9502432334 నెంబర్ కు సమాచారం అందించగలరు.

పేరుమార్పు

తాడిశెట్టి రాధారుక్మిణమ్మ W/o పాపారావు, సాతులూరు, బంటుమిల్లి మండలం, కృష్ణాజిల్లా. అందరూ నన్ను **తాడిశెట్టి రుక్మిణమ్మ** అని పిలుస్తారు. అయితే నాకు సంబంధించిన ఆధార్‌కార్డు, ఓటర్ కార్డు లలో **తాడిశెట్టి రాధారుక్మిణమ్మ** అని నమోదయ్యింది. తాడిశెట్టి రాధా రుక్మిణమ్మ అయినా, తాడిశెట్టి రుక్మిణమ్మ అయినా నేనే అని పేర్కొంటున్నాను. కావున అందరూ నన్ను **తాడిశెట్టి రాధారుక్మిణమ్మ**గానే పిలవాలని కోరుకుంటున్నాను.
తపాలా కేంద్రం పాలసీ నెంబర్ : **EA244884.**

ఇట్లు
తాడిశెట్టి రాధారుక్మిణమ్మ, W/o పాపారావు,
సాతులూరు, బంటుమిల్లి మండలం, కృష్ణాజిల్లా.

డాక్యుమెంట్ పోయినవి

రామబ్రహ్మం చౌదరి చలసాని, తండ్రి కుటుంబరావు చలసాని (లేట్), వయసు 75 సంవత్సరాలు గారి పేరున గల ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం,రామవరప్పాడు గ్రామం, ఆర్.ఎస్.నంబర్. 74/7, గుణదల సబ్ రిజిస్టర్ పరిధిలో గల డాక్యుమెంట్ నెంబర్.6846/2021 లు బ్యాంకుకు వెళు తుండగా మార్గమధ్యంలో పోయినవి. కావున పైనెంబర్ గల డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

రామబ్రహ్మం చౌదరి చలసాని,
తండ్రి కుటుంబరావు చలసాని (లేట్)
డోర్.నం.74-8-12/1, జెడి నగర్, పటమట
విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
సెల్:7330602192

మహారాజశ్రీ గౌరవనీయులైన ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి (M.A.C.T) వారి కోర్టు -కమ్ - ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో
యం.వి.ఓ.పి. నం.71/2023

మధ్యలో
షేక్ యస్దాని బేగం, వగైరా ... పిటీషనర్లు
మరియు
సిహెచ్. సాంబశివరావు, వగైరా ...రెస్పాండెంట్లు

టు :
R1) సిహెచ్. సాంబశివరావు,
తండ్రి వెంకటేశ్వరరావు, క్రైమ్ వెహికల్ ఓనరు,
AP 16-DK-5701, R/o. డోరు నెం.30-14-14,
దుర్గ అగ్రహారం, విజయవాడ నగరం,
యన్.టి.ఆర్. క్రిష్ణా జిల్లా - 521001.

సమన్లు

పై నంబరు యం.వి.ఓ.పి.లో పిటీషనర్లు మీ మీద మరియు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారిపై నష్టపరిహారం పొందు నిమిత్తం పై నంబరు కేసును గౌరవనీయులైన ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ జడ్జి గారి కోర్టులో దాఖలు చేయగా, మీకు అనేక పర్యాయములు పై కోర్టువారు సమన్లును పై కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పంపిననూ అవి అనివార్య కారణముల వలన మీకు చేరుట లేదు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయుట ఏమనగా తేది 25-04-2024న ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేక మీ తరఫున వకీలు ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై పై నెంబరు కేసులో మీ అభ్యంతరములు మరియు ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల సదరు యం.వి.ఓ.పి.ని మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

వాయిదా తేది : 25-04-2024

// పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : ఒంగోలు, **కాసు అంజిరెడ్డి,**
తేది : 16-04-2024. **కె.మల్లిఖార్జునరావు,**
న్యాయవాదులు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440591544.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
3
బుధవారం 17 ఏప్రిల్ 2024

గ్రామాల్లో బెల్టు షాపుల జోరు...



విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

ప్రజాశక్తి-గన్నవరం: మంచినీళ్లు దొరకని గ్రామాలు ఉన్నాయి కానీ మందు దొరకని ఊర్లు లేవంటే అతిశయోక్తి కాదు. ఎన్నికల తరుణంలో బెల్ట్ షాపుల జోరు మరింత పెరిగింది. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రభుత్వ వైన్ షాపుల్లో మనిషికి ఒక బాటిల్ ఇస్తారు. బెల్ట్ షాపుల్లో రెండు నుంచి ఆరు బాటిళ్లు వరకు ఇస్తున్నారు. కావాలంటే పది నుంచి 50 బాటిల్ అయినా ఇవ్వగలిగే స్థాయిలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. షాపుల్లోని కొంతమంది వ్యక్తులు డబ్బులు తీసుకుని కేసులకు కేసులు బెల్ట్ షాపులకు తరలిస్తున్నారనే విమర్శ ఉంది. దీని మీద అధికారుల నియంత్రణ లేకపోవడం గమనార్హం.

బెల్టు షాపులను నిషేధిస్తామని ప్రభుత్వం చెప్పిన మాట నీటి మూటేనని ఆచరణలో తేలిపోయిందని ప్రతి ఒక్కరూ అంటున్నారు. గ్రామాల్లో ఇంటింటా మద్యాన్ని ఏరులై పారిస్తోందని మహిళలు మండిపడుతున్నారు. సుప్రీంకోర్టు మద్యం ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు. దీనిని మేధావులు, విద్యావంతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లో ప్రతి గ్రామంలోనూ వీధికో బెల్టు షాపు నడుస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు మద్యం అమ్మకాలకు బారులు తెరిచారనే విమర్శలున్నాయి. అవి లేనిచోట బెల్టులకు ద్వారాలు తెరిచారని అంటున్నారు. ప్రస్తుతం మద్యం షాపులు ఊ ళ్లకు దూరంగా కొత్త ప్రదేశాల్లో ఏర్పాటు చేయడంతో మందు అందరికీ అందుబాటులో ఉండటం లేదు. ఈనేపథ్యంలో బెల్టులకు గిరాకీ పెరిగిపోయింది. గ్రామాల్లో ఒకటికి నాలుగు బెల్టులు పెట్టుకుని విక్రయాలు చేస్తున్నారు. మందు బాబులు పూటుగా తాగి హడావుడి చేస్తున్నారు. కొత్త నిబంధనలతో మద్యం షాపులు దూరమవుతాయని మందుబాబులు ఆందోళన చెందిన వీధికో బెల్టు ఉండటంతో ఆనందంగా ఉంటున్నారు. పగలు కష్టపడి సంపాదించిన సొమ్మంతా మందుకేఖర్చు చేస్తున్నారని మహిళలు తెలిపారు. బెల్టులతో మరింత ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. ముస్తాబాద, సూరంపల్లి, పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపవరపుగూడెం, చిక్కవరం, కొత్తగూడెం, తెంపల్లి, చిన ఆవుటపల్లి, అల్లాపురం, వీఎన్. పురం, చెంచులకాలనీ, గన్నవరం, మర్లపాలెంతో పాటు ఉంగుటూరు మండలంలోని 27 గ్రామాల్లో, బాపులపాడు మండలంలోని 34 గ్రామాల్లో, విజయవాడ రూరల్ మండలంలోని ఏడు గ్రామాల్లో బెల్టులు వీధికోకటి ఏర్పాటయ్యా యని స్థానికులు చెబుతున్నారు. ఒక్కో మండలంలో షాపులకంటే బెల్టుల్లో ఆదాయం బాగుందనే వాదనుంది. ఊరి జనాభాను బట్టి బెల్టు లు నడుస్తున్నాయి. ఆదాయం ఎక్కువగా ఉండటంతో వాటిని ఏర్పాటు చేసేందుకు కొందరు పోటీ పడుతున్నారు. రాజకీయంగా అధికారులపై వత్తిడి చేస్తున్న పరిస్థితి కూడా లేకపోలేదు. ముస్తాబాదలో గత కొన్నేళ్లు గా వైన్ షాపు లేదు. ఇప్పుడు ఏర్పాటు చేశారు. అయినా బెల్ట్ షాపుల నిర్వాహకులు తెగపడుతున్నారు. నిర్వాహకులు దండీగాజేబులు నింపుకున్నా రనే వాదనుంది. అధికారులు బెల్టుల నియంత్రణకు వెళితే రాజకీయ వత్తిళ్లతో వెనక్కి వచ్చేస్తునా న్నరు. ప్రధాన కూడలి ఏరియాల్లో పగలు, రాత్రి తేడాలు లేకుండా షాపుల్లో పెట్టి మందు అమ్మే స్తున్నారని మహిళలు తెలిపారు. కార్మికులు సంపాదించిన సొమ్మంతా మందుకే పోస్తున్నారని అంటున్నారు. జనాలకు అందుబాటులో షాపులు లేకున్నా బెల్టులు బాగా దగ్గరయ్యాయని సీనియర్ సిటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'సిద్ధం'తో ప్రజలకు నిరాశే మిగిలింది : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడలో జరిగిన సిద్ధం సభ పూర్తిగా విఫలమైందని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము విమర్శించారు. మంగళవారం స్థానిక 35వ వార్డు పర్యటనలో భాగంగా గణేష్‌సాయి ఎలక్ట్రానిక్స్ అధినేత కొత్త చంద్రశేఖర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి పట్టణాధ్యక్షుడు యర్రబోతు అర్జున్‌లతో కలిసి అయన మాట్లాడుతూ సిఎం గుడివాడ వచ్చారంటే ఎన్నో వరాలు ప్రకటిస్తారని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. సభలో జగన్ మాట్లాడుతుంటే పిట్ట కథలు చెప్పే వాడిగా తనను తాను పొగుడుకుంటూ ప్రజలకు చిరాకు తెప్పించారన్నారు. సభలో కొడాలి నాని మాట్లాడుతూ జగన్ నీతిమంతుడని ఇంత వరకు అబద్దాలు ఆడలేదని చెప్పారన్నారు. సభలో జగన్ మాట్లాడుతూ మరో అవకాశం కొడాలికి ఇస్తే తాను దగ్గర ఉండి పని చేయిస్తానని చెప్పడం జరిగిందని, కొడాలి ఇప్పటివరకు గుడివాడకు ఏమీ చేయలేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఒప్పుకున్నట్లు అయ్యిందని అన్నారు. సభలో టిడ్కో గృహాలపై కానీ, గుడివాడ అభివృద్ధిపై కానీ మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండెమడ రాఘవేంద్రరావు, కొత్త మురళీకృష్ణ, కొండేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: మరో రెండు నెలల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గన్నవరం పట్టణంలో నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి కేటాయించి, నిధులు మంజూరు చేయిస్తానని గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. స్థానిక రోటరీ ఆడిటోరియంలో మంగళవారం నాయీబ్రాహ్మణ సంఘీయుల ఆత్మీయ సమావేశం జరిగింది. యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గంలో నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పండు బాబు, వీరంకి వెంకట గురుమూర్తి, దాలిపర్తి ప్రసాద్, ఆముదాలపల్లి గోపాలకృష్ణ, మోపిదేవి శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ: నాగాయలంక మండలం బ్రహ్మానందపురం, అవనిగడ్డ మండలానికి చెందిన వేకనూరు, తుంగలవారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి యువకులు గుడివాక శివరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. మంగళవారం అవనిగడ్డ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయిపూడి వేణుగోపాలరావు, గుడివాడ శేషుబాబు, యాసం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యమూర్తికి సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలానికి వచ్చిన తెలంగాణ అపరమేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తికి హై5యూత్ ఫౌండేషన్ సత్కరించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోట్రు నాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ, పార్థసారధి, సెక్రటరీ కళివరపు రంగారావు, సభ్యులు మద్దాల వెంకటేశ్వరరావు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు కుటుంబరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువులన్నీ నూరు శాతం నింపాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య నివారణకు గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి చెరువులన్నీ నూరు శాతం నింపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులు, ఉపాధి హామీ పథకం కింద పనుల కల్పన అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సి ఎస్ గారి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితులు, తాగునీటి చెరువుల నింపే కార్యక్రమం గురించి సీఎస్ గారికి వివరించారు. అనంతరం కలెక్టర్ ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ కాలువల ద్వారా వస్తున్న నీటిని గ్రామాల్లో తాగునీటి చెరువులు, పట్టణాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు పూర్తిస్థాయిలో నింపాలన్నారు. ఈనెల 6వ తేదీ నుండి కాలువలకు నీటి విడుదల చేయడం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 150 చెరువుల వరకు 70 -80 శాతం వరకు నింపినట్లు అధికారులు కలెక్టర్కు నివేదించారు. మరో

నాలుగు రోజులు కాలువల ద్వారా నీటి సరఫరా ఉంటుందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్కు నివేదించారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, ప్రతిరోజు 90 వేల నుండి లక్ష మంది వరకు పనులకు వస్తున్నారని అధికారులు కలెక్టర్ కు నివేదించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, మచిలీపట్నం, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, పి వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డి ఈ మురళి, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహారావు

ఏడుకొండలు వర్ధంతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: నిమ్మాది ఏడుకొండలు ద్వితీయ వర్ధంతి సభ ఉయ్యూరులోమంగళవారం నిర్వహించారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ నిమ్మాది కొండలు తాను నమ్మిన సిద్ధాంతం కోసం, దళిత గిరిజన కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇప్పించడం కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్రం, ఉయ్యూరు మండల కార్యదర్శి బి.రాజేష్, నాయకులు అన్నే సుబ్బారావు, ఎస్‌కె ఇస్మాయిల్, గోపాల్, నాగమణి, చింతయ్య, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు: ఎండిఒ

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: వేసవిని దృష్టిలో పెట్టుకుని గుడివాడ మండలంలోని అన్ని మంచినీటి చెరువులను పూర్తిగా నీటితో నింపుతున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె గుడివాడ మండలంలోని వలివర్తిపాడు, దొండపాడు, మోటూరు, మల్లాయపాలెం గ్రామాలలో గుడివాడ ఛానల్ ద్వారా తాగునీటిని నింపే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. మూడు రోజులు తాగునీటిని మంచినీటి చెరువుల్లో పూర్తిగా నింపే ప్రక్రియ కీలకమని ఎటువంటి నీటి చౌర్యం జరగకుండా పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వంద శాతం త్రాగునీటిని చెరువులలో నింపే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డి వెంకటేశ్వరరావు, కార్యదర్శి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'శిరోముండనం కేసు తీర్పు వైసిపికి చెంపపెట్టు'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): దళితులను హింసిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి, నాయకులకు శిరోముండనం కేసులో విశాఖ న్యాయస్థానం ఇచ్చిన చెంపపెట్టు అని టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులపై రోజు ోజుకు అరాచకాలు ఎక్కువవుతున్నాయని తెలపారు. దళితుల మేనమామగా చెప్పుకొనే జగన్ దళితులను హింసించిన తోట త్రిమూర్తులు, అనంత బాబు లాంటి వారికి తమ పార్టీలో ఎందుకు పదవి ఇస్తున్నారో చెప్పాలన్నారు. దళితుల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వారిని ఆర్థికంగా వెనుకబడేలా చేశారన్నారు. దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు కూడా శిక్ష తప్పదని హెచ్చరించారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: పేద బాలబాలికల వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ స్థానిక నోబెల్ కాలనీలో ఉన్న కె ఎన్ హెచ్ (కొండా జ్ఞానయ్య) బాలుర వసతి గహానికి సుమారు లక్ష రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేయడం జరిగింది. వసతి గృహంలో ఉండే సుమారు 50 మంది విద్యార్థులు ప్రతిరోజూ ఈ దారిలో నడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన మైత్రీ ఫౌండేషన్ నిర్వాహకులు హోత ఫణి, మచిలీపట్నం వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆశాలత సహకారంతో ప్రముఖ కాంట్రాక్టర్ ఎంఎస్‌బి శ్రీనివాసరావు చొరవతో రోడ్డుకు మరమ్మతులు చేయించి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ వెంకటరావు, స్టార్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ రామ్, అధ్యక్షులు కె.వేణుకుమార్, కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

నేడు శ్రీరామమూర్తి ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్‌మూర్తి బుధవారం నుండి ప్రచారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 8:30 గంటలకు అవనిగడ్డలో వేంచేసి ఉన్న శ్రీలంకమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండియా వేదిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
బుధవారం
17 ఏప్రిల్ 2024

ఉమ్మడి అభ్యర్థికే మద్దతు : బూరగడ్డ

సమావేశంలో మాట్లాడుతున్న వేదవ్యాస్

ప్రజాశక్తి-పెడన: టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్‌కే తమ మద్దతు ఉందని ఉంటుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ శివారు తోటమూలలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలసౌరి, కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ, కృష్ణప్రసాద్‌లతో గత రెండు రోజులు క్రితం చర్చలు జరిపామన్నారు. తన కార్యకర్తలు, అభిమానులు, ద్వితీయ శ్రేణి నాయకులు ఆధైర్య పడొద్దన్నారు. తాను అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలతోనే ఉంటానని భరోసా కల్పించారు.

ప్రభుత్వాల విధానాలతో ప్రజలపై భారాలు

సిపిఎం 'సెంట్రల్' అభ్యర్థి సిహెచ్.బాబూరావు

24వ డివిజన్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బాబూరావు, సిపిఎం నేతలు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న విధానాల వల్ల ధరలు, పన్నుల భారాలతో ప్రజలు ఇబ్బందుల పడుతున్నారని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు అన్నారు. 24వ డివిజన్ సీతారాంపురం తదితర ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల అవినీతిని ప్రధాని సమర్ధించడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా కార్పొరేట్ల నుండి ముడుపులు తీసుకుని బిజెపి, టిడిపి, వైసిపి అవినీతిపరులకు మేలు చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని సంక్షేమాన్ని చూపి ఓట్లు అడగలేక సానుభూతి రాజకీయాల కోసం వెంపర్లాడుతోందని, రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిందని అన్నారు. మోడీతో టిడిపి జత కట్టి రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిందన్నారు. విజయవాడలో గతంలో టిడిని, నేడు వైసిపి ప్రజాప్రతినిధులు వివిధ రూపాల్లో ప్రజలను కొల్లగొట్టి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రజల ఇళ్ల నిర్మాణంలోనూ భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. నగరాభివృద్ధిని విస్మరించారన్నారు. ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం సాగించే సిపిఎం, కమ్యూనిస్టులేని, ఓట్లు అడిగే వారికి మాత్రమే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.రమణారావు, కె.సరోజ, వై సుబ్బారావు, పి.వి.ఆంజనేయులు, లక్ష్మణ, మహేష్, గురుమూర్తి, మురహరి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి బాలాజీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా విజిలెన్స్ బందాల అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,జిల్లా స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో మంగళవారం కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాల్లో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఎన్నికలకు సంబంధించి శాంతి భద్రతలు, భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు.ఎన్నికలలో వివిధ శాఖలతో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ బందాలు ఒకే టీం గా భావించి టీం స్పిరిట్ తో పనిచేయాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు కషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా విజిలెన్స్ బందాలు అప్రమత్తంగా వ్యవహరించి మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలను నియంత్రించాలని, అక్రమ రవాణా అరికట్టాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కు 48 గంటల ముందు డ్రై డే పటిష్టవంతంగా అమలు చేయాలని అన్నారు. ఎస్ ఈ బి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నిష్పక్షపాతంగా సీజ్ చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అందుబాటులో గల పోలీస్ దళాలు, ఇంకా అవసరమైన పోలీస్ ఫోర్స్ గురించి కలెక్టర్ సమీక్షిస్తూ ఎన్నికల నిబంధనల మేరకు ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల సేవలను వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికలలో కమ్యూనికేషన్ ప్రణాళిక సమీక్షించిన కలెక్టర్ అందుబాటులో గల వైర్లెస్ సెట్లు, ఇంకా అవసరమైన సెట్స్ సమకూర్చుకొనుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు గుర్తించిన రూట్లు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, షాడో టీమ్స్ ఏర్పాటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. ఎన్నికలలో డబ్బు, మద్యం, మాదక ద్రవ్యాలను అరికట్టుటకు, ప్రత్యేక దష్టి సారించాలన్నారు.నేషనల్ డేటా బేస్ ఫర్ ఆర్మ్డ్ లైసెన్స్ అనుసరించి జిల్లాలో లైసెన్సుడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకుని, చట్టబద్ధం కాని ఆయుధాలు లేకుండా నియంత్రించాలన్నారు. ఎన్నికలలో హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా రౌడీ షీటర్ లను నిష్పక్షపాతంగా బైండోవర్ చేయడంతో పాటు నిబంధనల మేరకు వారి నుండి నిర్దేశించిన మొత్తానికి సెక్యూరిటీ బాండ్ తీసుకోవాలన్నారు. ఎక్కడా రీ పోలింగ్ కు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్, గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బందాల వాహనాలకు జిపిఎస్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు ఈ బందాల చర్యలను ఫిర్యాదుల పరిష్కార కేంద్రం నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ ద్వారా గాని, ఇతర విధాలలో ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలన్నారు.డి ఆర్ వో కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పటిష్టవంతమైన డిస్ట్రిక్ట్ ఎఫ్. ఎస్. టి. టీము ఏర్పాటు చేశారని, ఎక్కడ ఏ ఫిర్యాదు అందిన తక్షణమే స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 18 నుండి నామినేషన్లు ప్రారంభం అవుతున్నాయని, నామినేషన్ ప్రోటోకాల్ ప్రకారం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద భద్రత చర్యలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎఎస్పి జి వెంకటేశ్వరరావు, వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, పి వెంకటరమణ, శ్రీదేవి, బాలసుబ్రమణ్యం, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్ తదితర శాఖలకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు పాల్గొన్నారు.

ముగ్గురు మంత్రులను ఇచ్చిన మైలవరం

అత్యధికంగా ఐదుసార్లు గెలిచిన చనుమోలు వెంకట్రావు

ప్రజాశక్తి-మైలవరం: ఉమ్మడి కష్ణాజిల్లాలో చెరగని ముద్ర వేసుకున్న నేతలను అందించింది మైలవరం నియోజకవర్గం. ఆర్అండ్‌బి, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన చనుమోలు వెంకట్రావు ఇదే నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన వడ్డే శోభనాద్రీశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన దేవినేని ఉమామహేశ్వరరావు మైలవరం నుండే గెలుపొందారు. ముగ్గురు మంత్రులను అందించిన నియోజకవర్గంగా మైలవరం ఓ గుర్తింపు పొందింది. ఇప్పటివరకు నియోజకవర్గంలో 14 సార్లు ఎన్నికలు జరిగాయి.

1955 లో ఏర్పడింది

1955లో మైలవరం నియోజకవర్గం ఏర్పడింది. ఇది కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉండేది. 1955, 1962ల్లో జరిగిన ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి వెల్లంకి విశ్వేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై విజయబావుటా ఎగురవేశారు. అనంతరం జి కొండూరు మండలం వెలగలేరుకు చెందిన చనుమోలు వెంకటరావు 1967లో కాంగ్రెస్ తరపున ఎన్నికల బరిలోకి దిగి సిపిఐ అభ్యర్థి విశ్వేశ్వరరావుపై విజయం సాధించారు. ఆ తర్వాత చనుమోలు వెంకట్రావు వరుసగా మూడు పర్యాయాలు గెలుపొందారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఆ పార్టీ తరపున నిమ్మగడ్డ సత్యనారాయణ పోటీచేసి కాంగ్రెస్‌పై విజయం సాధించారు. టిడిపి ఆవిర్భావం అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులే ఎక్కువసార్లు విజయం సాధించారు.

మారిన నియోజకవర్గ స్వరూపం

2009 ఎన్నికల సమయంలో నియోజకవర్గాల పునర్విభజనకు ముందు ఎ.కొండూరు మండలం దీనిలో ఉండేది. పునర్విభజన తర్వాత ఎ.కొండూరు మండలాన్ని తిరువూరులో కలిపారు. విజయవాడ రూరల్ మండలం పరిధిలోగల గొల్లపూడి, జక్కంపూడి, రాయనపాడు, పైడూరుపాడు, కొత్తూరు తాడేపల్లి పంచాయతీలను మైలవరం నియోజకవర్గంలో కలిపారు. అప్పటివరకు ఇబ్రహీంపట్నం మినహా ఇతర ప్రాంతమంతా గ్రామీణ వాతావరణంలోనే ఉంది. గొల్లపూడి చేరికతో విజయవాడ నగరానికి మైలవరం నియోజకవర్గం చేరువైంది.

ఆ ముగ్గురే...

నియోజకవర్గ ఏర్పడినప్పటి నుంచి సిపిఐ నుంచి వెల్లంకి విశ్వేశ్వరరావు, కాంగ్రెస్ నుంచి చనుమోలు వెంకటరావు, టిడిపి నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు వరుస విజయాలను సొంతం చేసుకున్నారు. చనుమోలు వెంకట్రావు 1967, 1972, 1978 ఎన్నికల్లో గెలుపొందడంతోపాటు 1985, 2004 ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ఐదుసార్లు గెలిచిన ఎంఎల్ఎగా నిలిచారు. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 14 సార్లు ఎన్నికలు జరగ్గా ఆరుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఐదుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, రెండుసార్లు సిపిఐ అభ్యర్థులు గెలుపొందారు.

మైలవరం నుండి గెలుపొందిన వారి వివరాలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ
1955	వెల్లంకి విశ్వేశ్వరరావు	సిపిఐ	పెదర్ల వెంకట సుబ్బయ్య	కాంగ్రెస్
1962	వెల్లంకి విశ్వేశ్వరరావు	సిపిఐ	పెదర్ల వెంకట సుబ్బయ్య	కాంగ్రెస్
1967	చనుమోలు వెంకట్రావు	కాంగ్రెస్	వెల్లంకి విశ్వేశ్వరరావు	సిపిఐ
1972	చనుమోలు వెంకట్రావు	కాంగ్రెస్	డి.మధుసూదనరావు	ఇండి
1978	చనుమోలు వెంకట్రావు	కాంగ్రెస్	ఆనందబాబు	జనతా
1983	నిమ్మగడ్డ సత్యనారాయణ	టిడిపి	చనుమోలు వెంకట్రావు	కాంగ్రెస్
1985	చనుమోలు వెంకట్రావు	కాంగ్రెస్	నిమ్మగడ్డ సత్యనారాయణ	టిడిపి
1989	కోమటి భాస్కరరావు	కాంగ్రెస్	జ్యేష్ఠ రమేష్‌బాబు	టిడిపి
1994	జ్యేష్ఠ రమేష్‌బాబు	టిడిపి	చనుమోలు వెంకట్రావు	కాంగ్రెస్
1999	వడ్డే శోభనాద్రీశ్వరరావు	టిడిపి	కోమటి సుధాకరరావు	కాంగ్రెస్
2004	చనుమోలు వెంకట్రావు	కాంగ్రెస్	వడ్డే శోభనాద్రీశ్వరరావు	టిడిపి
2009	దేవినేని ఉమామహేశ్వరరావు	టిడిపి	అప్పసాని సందీప్	కాంగ్రెస్
2014	దేవినేని ఉమామహేశ్వరరావు	టిడిపి	జోగి రమేష్	వైసిపి
2019	వసంత వెంకట కృష్ణ ప్రసాద్	వైసిపి	దేవినేని ఉమామహేశ్వరరావు	టిడిపి

బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: రానున్న ఎన్నికల్లో బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించాలని, లోక్‌సభలో సిపిఎం, వామపక్షాల బలాన్ని పెంచాలని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పడేలా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం టౌన్ విస్తృతస్థాయి సమావేశం కొండపల్లిలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్య, భారత రిపబ్లిక్ ఉనికే ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగానికి నాలుగు మూల స్తంభాలుగా భావించే లౌకికవాద ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం వ్యవస్థలను ఒక పద్ధతి ప్రకారం ధ్వంసం చేసే క్రమాన్ని ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లోకి విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణను తిప్పికొట్టాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదనంగా ఉద్యోగాలను సృష్టించగలిగేలా ఎంఎస్ఎంఇలను బలోపేతం చేసి, విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి కార్యదర్శి ఎం.మహేష్, మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బొర్రా కిరణ్, సిపిఎం నాయకులు చింతాల శివ, బడిషా వెంకటేశ్వరరావు, ఇ.కొండలరావు, మాజీ సర్పంచ్ వెనిగెళ్ల అమ్మాజీ, యేసుదాస్, చిలుకూరు సర్పంచ్ సురేష్, రాగాల రాము పాల్గొన్నారు.

రంగంలో రాజకీయ వారసులు !

- వైసిపి, టిడిపి, కాంగ్రెస్ నుండి 8 మందికి సీట్లు కేటాయింపు
- మచిలీపట్నం పార్లమెంట్లో ఒకరికి



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల రంగంలోకి రాజకీయ వారసులు పోటీలోకి దిగుతున్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 8 మంది, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకరు వైసిపి, టిడిపి అభ్యర్థులుగా బరిలో నిలవనున్నారు. అభ్యర్థుల పేర్లను ప్రధాన పార్టీలు ప్రకటించాయి.

అవనిగడ్డ ఎంఎల్ఏగా వరుసగా 1989, 1994, 1999ల్లో సింహాద్రి సత్యనారాయణ గెలుపొందారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఆయన కుమారుడు సింహాద్రి చంద్రశేఖర్‌ను మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా వైసిపి బరిలో నిలిపింది. చంద్రశేఖర్ తొలిసారిగా ఎన్నికల బరిలో దిగుతున్నారు. మచిలీపట్నం ఎంఎల్ఏగా 2004, 2009, 2019ల్లో పేర్ని వెంకట్రామయ్య (నాని) విజయం సాధించారు. ఈ సీటును ప్రస్తుతం పేర్ని నాని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు అధికార వైసిపి కేటాయించింది. ఈ నియోజకవర్గం నుంచి 1999లో టిడిపి నుంచి నడకుదుటి నరసింహారావు ప్రాతినిధ్యం వహించారు. ఈ ఎన్నికల్లో ఆయన అల్లుడు కొల్లు రవీంద్రకు టిడిపి సీటు కేటాయించింది. 2014 టిడిపి హయాంలో కొల్లు రవీంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1957లో మచిలీపట్నం ఎంపిగా, 1978, 1985, 1989 సంవత్సరాల్లో వరుసగా మూడుసార్లు అవనిగడ్డ ఎమ్మెల్యేగా మండలి వెంకట కృష్ణారావు ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత ఈ నియోజకవర్గం నుంచి ఆయన కుమారుడు మండలి బుద్ధప్రసాద్ 1999, 2014ల్లో కాంగ్రెస్, టిడిపి నుంచి ప్రాతినిధ్యం వహించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా ఆయన రంగంలో దిగుతున్నారు. పెడన, గతంలో మల్లేశ్వరం నియోజకవర్గాల నుంచి 1994, 1999, 2014ల్లో కాగిత వెంకట్రావు టిడిపి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2019 ఎన్నికల్లో ఆయన కుమారుడు కృష్ణప్రసాద్‌కు టిడిపి పెడన టికెట్ కేటాయించింది. వైసిపి గాలిలో ఆయన ఓటమి పాలయ్యారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి మరోసారి కాగిత కృష్ణప్రసాద్‌కు అవకాశం కల్పించింది. 2014లో వైసిపి కైకలూరు అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన ఉప్పాల రామప్రసాద్ కుమారుడు ఉప్పాల రాముకు వచ్చే ఎన్నికల్లో వైసిపి పెడన సీటును కేటాయించింది. 1983, 1985 ఎన్నికల్లో వసంత నాగేశ్వరరావు నందిగామ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ నియోజకవర్గం ఎస్‌సి రిజర్వు అయింది. ఆయన కుమారుడు కృష్ణప్రసాద్ గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మైలవరం నుండి పోటీ చేసి గెలుపొందారు. తాజాగా ఇక్కడ నుంచే టిడిపి అభ్యర్థిగా రంగంలో దిగుతున్నారు. నందిగామ నియోజకవర్గం నుంచి తంగిరాల ప్రభాకరరావు మృతి తర్వాత ఆయన కుమార్తె సౌమ్య 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. మరోసారి టిడిపి సౌమ్యకు సీటు కేటాయించింది. అలాగే తిరువూరు నుండి ఎన్నికై వై.ఎస్.రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన కోనేరు రంగారావు కుమార్తె లాం తాంతియా కుమారి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నారు. ఆమె కూడా తిరువూరు నుండి పోటీకి దిగుతున్నారు.

ప్రజా సమస్యలు పట్టని వారిని ప్రశ్నించండి

గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి వెంకటేశ్వరరావు ప్రచారం

పెద ఆవుటపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి..గన్నవరం, ఉంగుటూరు

ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కేవలం ఎన్నికలప్పుడే ప్రజలు గుర్చుకు వచ్చే నేతలను ఓట్లు అభ్యర్థించడానికి వచ్చిన సందర్భంలో ప్రశ్నించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్ అన్నారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు మంగళవారం పెద అవుటపల్లి గ్రామంలోని ముస్లింపేటలో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు వేయలేదని, వర్షం పడితే మురుగునీరు ఎక్కడికక్కడే నిలబడుతుందని, రోగాలు వచ్చి ఆసుపత్రికి వెళితే సరిగా చూడటం లేదని మహిళలు పేర్కొన్నారు. మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో వివిధ పార్టీల నాయకులు వస్తున్నారు, మాయ మాటలు చెబుతున్నారు కానీ పనులు చేయడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ బిజెపి పాలనలో సామాన్య ప్రజలకు కష్టాలు పెరిగిపోయాయన్నారు. బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతును నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆర్థిక నేరాల పేరుతో ప్రతిపక్ష నేతలను జైళ్లకు పంపడం, నిజమైన ఆర్థిక నేరగాళ్లు బిజెపిలో ఉంటే మంచివారుగా భావిస్తున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికలలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే మోడీ రాజ్యాంగం అమలవుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇండియా వేదికకు రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతోందన్నారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేపట్టే కార్మిక నాయకుడు వెంకటేశ్వరరావును గన్నవరం నియోజకవర్గంలో గెలిపించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం ఉంగుటూరు మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ప్రణాళిక రూపొందించడానికి సిపిఎం పాటు పడుతుందన్నారు. ఇండియా వేదిక బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి రాజారావు, కడవకొల్లు రామరాజు, మాగంటి సాంబశివరావు, సలీమ్, వెన్నుతల సర్పంచి తెల్లాకుల రామమోహనరావు, సీతారామరాజు, కరీముల్లా, అరుణ్, ఉదయభాను పాల్గొన్నారు.

ఎర్రజెండాకు మద్దతివ్వండి : నరసింహారావు

మైనార్టీల సంక్షేమానికి, పేదల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్న ఎర్రజెండాకు ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు ఎన్నికల గుర్తు సుత్తి, కొడవలి, నక్షత్రంకు ఓట్లు వేయాలని కోరుతూ మంగళవారం ఇంటింటా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం, మైనారిటీ సంఘం నాయకులు బాబావలి, మీరా ఖాన్ నేతృత్వంలో ముస్లింలను కలసి మైనార్టీల సంక్షేమానికి సిపిఎం చేస్తున్న కృషిని వివరించారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిం, మైనార్టీల మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. మరోసారి బిజెపి దేశంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేసి, ప్రజాస్వామ్యవాదులపై దాడులు చేస్తారని, అక్రమంగా కేసులు పెట్టి జైళ్ల కు పంపుతారని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో డబ్బులు వెదజల్లి జనాన్ని మభ్యపెట్టి ఓట్లు వేయించుకుందామని రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. నీతివంతమైన రాజకీయాల కోసం వెంకటేశ్వరరావుకు ఓట్లు వేసి మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు పఠాన్ సర్దార్, మిరప నాగేశ్వరరావు, దాదా, కట్టేవరకు విజయ్‌కుమార్, మల్లంపల్లి ఆంజనేయులు, మాదల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక వివేకానంద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కరెస్పాం డెంట్లో శ్రీనివాస రావు, రాజా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యునైటెడ్ కౌన్సిల్ బ్ల్ ఆఫ్ ఇండియా వారు 4వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు డిసెంబర్, జనవరిలో నేషనల్ లెవెల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపి బహుమతులు గెలుచు కున్నారన్నారు. వీరిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

వైసిపి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : వైసిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు మైలవరంలోని 19, 20 వార్డులతో పాటు బాలయోగి నగర్‌లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. మహిళలు దిష్టి తీసిపూలతో స్వాగతం పలికారు. ప్రచార సమయంలో వృద్ధులు మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ, ఇంటింటికి తిరుగుతూ ఈ ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. సామాన్యుడినైన తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కొన్నిచోట్ల టీకాస్తు, టిఫిన్ వేస్తూ కనిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమస్ఫూర్తితో పని చేస్తాం : కాంగ్రెస్

ప్రజాశక్తి - గంపలగూడెం: ప్రతి నిమిషం ఉద్యమ స్ఫూర్తితో పనిచేసే జాతీయ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని తిరువూరు నియోజకవర్గ జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని లామ్ తాంతియా కుమారి తెలిపారు మంగళవారం మధ్యాహ్నం స్థానిక మండల కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు ఎడ్లపల్లి రామకృష్ణ అధ్యక్షతన ఈ నెల 18వ తేదీ నుండి జరగనున్న ఎన్నికల ప్రచారం నిర్వహించే విధివిధానాలను, నాయకులకు తెలిపారు. అనంతరం విలేకరులతో ప్రాంతీయ మాట్లాడుతూ దేశంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ సురేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ మోదుగు డేనియల్, సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - మైలవరం : పని దినాల కంటే తక్కువ కూలి ఇస్తున్నారని, హాజ రులో అవకత వకలు జరు గుతు న్నాయని మండలం లోని పొందుగల గ్రామా నికి చెందిన కరువు (ఉపాధి) కూలీలు మంగళవారం ఆందోళన చేసి కరువు పనులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు వెళితే 11 గంటల వరకు పనులు చేస్తున్నామని పనికి తగ్గ వేతనం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు మస్తరు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవాలని, పని ప్రదేశంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 200 మంది పైగా ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అభ్యర్థులపై క్రిమినల్ కేసులుంటే టివి, పేపర్లలో ప్రకటించాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అర్.వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉంటే వాటిని వాటిని తప్పనిసరిగా టివి, పేపర్లలో ప్రసారం చెయ్యాలన్నారు. ఏప్రియల్ 29 నుండి పోలింగ్ తేదీ మే 13 వరకు మూడు సార్లు కేసుల వివరాలు లోకల్ పేపర్లలో, టీవీలలో ప్రసారం చెయ్యాలన్నారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటలలోపు టీవీలలో బోల్డ్ లెటర్స్‌తో వెయ్యాలి. జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,04,595 వీరిలో 98,121 పురుషులు, 1,06,462 మహిళలు, 12 ట్రాస్ జెండర్స్ ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు ఏప్రియల్ 18 నుండి 25 వరకు నామినేషన్స్, 26న స్క్రుట్నీ, 29న నామినేషన్లు విత్ డ్రా, 10 వేలు డిపాజిట్, ఎస్సి, ఎస్టీ 5 వేలు డిపాజిట్ చేయాలని ఎన్నికలు మే 13 న జరుగుతాయని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పోలీస్ బందోబస్త్, పారామిలటరీ బలగాలు సిద్ధం చేశామని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో 222 పోలింగ్ బూత్‌లలో 116 సమస్యాత్మకత కేంద్రాలగా గుర్తించామన్నారు. ఇప్పటి వరకు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో 62,59,000 లక్షల నగదు, 5 లక్షలు విలువైన మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

చిత్తశుద్ధితో పనిచేస్తున్న సిఎం : ఎంపి ఆర్.కృష్ణయ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ఆవరణలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి బిసిల ఆత్మీయ సదస్సు సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, టీటీడీ పాలకమండలి సభ్యులు సిద్ధవటం యానాదయ్య, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితర బిసి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి సీఎంగా, సామినేని ఉదయభానుని ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా చూడాలని అందుకు బీసీలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఉదయభాను మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారంలోకి వచ్చాక అన్ని విధాలుగా నాశనం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను, యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు, రాష్ట్ర నెడ్ క్రాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బేబీరాణి, పెనుగంచిప్రోలు దేవస్థానం చైర్మన్ జంగాల వాసు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : కరెంట్ షాక్‌తో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన వత్సవాయి మండలంలో డబ్బాకుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన సోషల్ మీడియా కన్వీనర్ కొట్టే సునీల్ కరెంట్ షాక్ తగలడంతో మృతిచెందాడు. విషయాన్ని తెలుసుకుని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సునీల్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. డబ్బాకుపల్లి సొసైటీ అధ్యక్షులు పండగ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి కొట్టే చిన్న నాగేశ్వరరావు, సయ్యద్ బాబు, గాదెల రామారావు, మాజీ ఎంపీపీ రూపుల నాయక్, ఎంపీపీ గొలుసు రమాదేవి తిరుపతిరావు, జడ్పిటిసి యేసుపోగు దేవమని శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ గుత్తా శంకర్రావు, రమాకాంత్, శ్రీనివాసరావు, రన్ హుస్సేన్, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

'బేటీ బచావో - బేటీ పడావో'

గంపలగూడెం వార్తలు: చిన్న వయసులో వివాహాలు మంచిది కాదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భారతి తెలిపారు. స్థానికంగా ఉన్న సచివాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భారతి మాట్లాడుతూ తగిన వయసు లేని బాలికలకు వివాహాలు చేయడం వల్ల అనారోగ్యం పాలవుతారని తెలిపారు. వారి భవిష్యత్తు సాఫీగా ముందుకు సాగదని, తల్లిదండ్రులు తమ బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టి బాల్యవివాహాలను ఆపాలని సూచించారు. ఈ విషయాలను గ్రామాల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొలను, గంపలగూడెం, సెక్టార్ల సూపర్‌వైజర్లు రేవతి, ముని లక్ష్మి, ఐసిడిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరాం తాతయ్య ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జనసేన, బీజేపీ బలపరిచిన టిడిపి ఉమ్మడి అభ్యర్థి శ్రీరాం తాతయ్య గెలుపు కోసం జగ్గయ్యపేట పట్టణంలో స్థానిక కోదాడ రోడ్‌లో జనసేన పార్టీ తరపున ప్రచారం నిర్వహించారు. ఎక్కడ చూసినా ఎటు వెళ్లినా ప్రతి ఒక్కరు మహిళలు, వ్యాపారస్తులు సానుకూలంగా స్పందిస్తున్నారని, తప్పకుండా కూటమి ప్రభుత్వం రావాలని, రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని ప్రతి చోట అంటున్నారని తెలిపారు. నియోజకవర్గ జనసేన పార్టీ తాతయ్య గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్, జనసేన నాయకులు గోవింద్, టిడిపి నాయకులు మార్తి వీరకష్ణ, జనసైనికులు త్రిశాంత్, నాగ, అఖిల్, అరవింద్, తరుణ్, వంశీ, సాయి, గోపి పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి నల్లగట్ల ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం : తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు సతీమణి సుధారాణి మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. స్థానిక తూర్పు దళితవాడలో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో జగనన్న సారధ్యంలో జనరంజక పాలన కొనసాగుతుందని, మళ్లీ ఆ పార్టీని ఆదరించాలని కోరారు. రేపటి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి, ఎంపి అభ్యర్థి కేశినేని, నాని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసులను గెలిపించి, మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సిఎం చేయాలని సుధారాణి ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో 36 మంది వాలంటీర్లు గానూ, 22 మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. చిల్లకల్లు ఎంపిడిఒ రమేష్‌కు రాజీనామా అందజేశారు. **వత్సవాయి :** మక్కపేటకు చెందిన 22 మంది వాలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. ఈ మేరకు వారు రాజీనామా పత్రాలను ఎంపీడీవో టిసికేజే భరత రాజుకు అందజేశారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 20 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. **హనుమాన్ జంక్షన్ న్యూస్ :** బాపులపాడు ఎండిఓ కె.రత్న కుమారికి వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను అందించారు. కె.సీతారామపురం గ్రామ పంచాయతీ పరిధిలోని 13 మంది రాజీనామా చేశారు.

రచయిత నారాయణరావు మృతి

ప్రజాశక్తి - తిరువూరు : తన రచనల ద్వారా తెలుగు భాషకు సేవలం దించిన ప్రముఖ రచయిత అల్లాడ నారాయణ రావు(83) మృతి తెలుగు భాష రచ నలకు తీరనిలోటని తిరువూరు రచయితల సంఘం ప్రధానకార్యదర్శి రేపాక రఘునందన్ అన్నారు. తిరువూరులోని అయన నివాసంలో సోమ వారం రాత్రి మరణించారు. మంగళవారం మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన రఘునందన్ అయన జీవిత విశేషాలను వివరించారు. తెలుగు భాషలో తెనా లి రామకష్ణ, ప్రభుత్వం కళ్ళు మూసుకోలేదు, ఆహుతి, కర్ణ హదయం, భరత శపథం, రావణ పరితాపం, అశ్వ త్థామహతః, అప్పాజీ అంతిమ యాత్ర, మొండోడు, మహాభారతేతిహాసము, కర్ణుని పాత్ర – వ్యక్తిత్వం, రుచీ దేవి గ్రంథంతో పాటు గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8వ తరగతి తెలుగు ఉపవాచకం కోసం నారాయణరావు రాసిన మణిదీపాలు మంచి పేరు తెచ్చి పెట్టిందన్నారు. ఆయన రాసిన జ్ఞానోదయం నాటిక దూరదర్శన్ సప్తగిరిలో తిరువూరు కళాకారులతో ప్రదర్శించబడి ఎంతో పేరు ప్రఖ్యాతగాం చిందన్నారు. నారాయణ రావుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

మృతిచెందిన మేరీ

మేరీ కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో విద్యుత్ షాక్ గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన సాలి మేరీ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం మాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ షాక్ గురైతే సరైనా వైద్యం కూడా చేయించలేదని, దాని వల్లనే ఆమె మృతి చెందిందని మండిపడ్డారు. యాజ మాన్యమే బాధ్యత వహించి కాంట్రాక్టు ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరారు. మేరీ కుటుంబాన్ని ఆదుకోకపోతే మాల ఐక్య వేదిక అధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. యాజమాన్యానికి కనీసం మానవతా దక్పథం లేకపోవడం దారుణమన్నారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి - తిరువూరు : తన కుమారుడు కనిపించటం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో మిసింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ మంగళవారం విలేకరులకు తెలిపారు. నడిమి తిరువూరుకు చెందిన గూగులోతు గోపికృష్ణ (34) హైదరాబాద్‌లో డిఆర్‌డిఎ శాఖలో కాంట్రాక్టు ప్రాతపదికన జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. తల్లిదండ్రులను చూడటానికి మార్చి 13న తిరువూరు వచ్చాడు. అదే నెల 14 నుండి కనిపించటం లేదని తండ్రి పిక్లా నాయక్ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తికి జరిమానా

ప్రజాశక్తి, గుడ్లవల్లేరు : కర్రతో గాయపరిచిన వ్యక్తికి రూ.10వేలు జరిమానా విధించినట్లు గుడ్లవల్లేరు ఎస్ఐ జి.సత్యనారాయణ తెలిపారు. 2.9.2019 న డోకిపర్రు గ్రామానికి చెందిన పురటి పాటి కుమార్ స్వామి తన తల్లి అమ్మాజీని కర్రతో తలపై కొట్టగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి ఏపీపీ సత్యవాణి మంగళవారం ఫిర్యాది తరపున వాదించగా ముద్దాయికి గుడివాడ ఏజేఎఫ్ సీఎం కోర్టు జరిమానా విధించింది.

ఎస్‌బిఐ లైఫ్ ఐడియా ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత విశ్వసనీయమైన ప్రయివేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఐడియేషన్ ఎక్స్ పేరుతో తొలి విడతగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ముఖ్యంగా బీ- స్కూల్ విద్యార్థులను ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

నేడు రెండో భద్రాద్రిలో కళ్యాణం

ప్రజాశక్తి - గుడివాడ రూరల్ : రెండో అపర భద్రాద్రిగా పేరు గాంచిన గుడివాడ మండలం మోటూరులోని శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రీ సీతారామస్వామి వారి తిరుక్కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గొరిపర్తి నాగమౌనిక తెలిపారు. యాత్రికుల సౌకర్యార్థం మార్కెట్ సెంటర్ నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మంచినీరు, మజ్జిగ, భోజన సదుపాయాలు భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న వలవెన్

ప్రజాశక్తి - మోపిదేవి : మోపిదేవి గ్రామంలో శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (రెవెన్యూ ఎండోమెంట్) ఆర్.కరికల్ వలవెన్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఆలయ పండితులు, ఘన స్వాగతం పలికారు. ఆయనను ఆలయ డిప్యూటీ కమీషనర్ కార్యనిర్వణాధికారి నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

'ఉద్యోగావకాశాలు టిడిపితోనే'

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : పేదల సంక్షేమానికి, పారిశ్రామికవాడ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనకు గన్నవరం టిడిపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును బలపరిచేలా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని యార్లగడ్డ సతీష్, లక్ష్మి దంపతులు ప్రజలను కోరారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. సూపర్‌సిక్స్ పథకాలతో పాటు ఎన్డీఏ కూటమి ప్రకటించిన పథకాల వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

అక్రమ కేసుల తీరును ప్రజల్లోకి తీసుకెళతాం : సుంకర

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరంలో న్యాయవాదులు సి హెచ్.అంజయ్య, అనుమోలు వెంకటేశ్వరరావు, జి.భాస్కరావులపై కుట్ర పూరితగా పెట్టిన ఎస్.సి, ఎస్.టి, అట్రాసిటీ కేసులో నిజాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడానికి కృషి చేస్తామని, ఆలిండియా లాయర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక రాయనగర్ కళ్యాణ మంటపంలో ఐలూ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో గన్నవరంలో న్యాయవాదులపై ప్రశాంతి పెట్టిన ఎస్.సి, ఎస్.టి, అట్రాసిటీ కేసును ఎత్తివేయాలని సదస్సు నిర్వహిచారు. దీనికి ఐలూ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. న్యాయవాదులు ఓసీ, బీసీ అయినంత మాత్రాన ఎస్సి లను కులం పేరుతో తిట్టారని, అందులోనూ ఐలూ యూనియన్‌లో సభ్యులుగా ఉన్నవారు సామాజిక దక్పథం, క్రమశిక్షణ కలిగి ఉంటారని తెలిపారు. అట్రాసిటీ కేసులో పోలీసు అధికారులు కూడా న్యాయ బందంగా వ్యవహరించాలన్నారు. అట్రాసిటీ కేసు కట్టడం దారుణమన్నారు.

మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

ఎవరో చెప్పారని అక్రమ కేసులు కడితే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఇప్పటికయినా పోలీసులు అట్రాసిటీ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఐలూ రాష్ట్ర కార్యదర్శి యం. మాదవరావు, సంయుక్త కార్య దర్శి శ్రీనివాసరావు, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, ఎమ్. ఆర్. పి. ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచ్చేటి మురళి, ఎస్. సి సెల్ నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, లాయర్ తిరివిధి వెంకయ్య, పెద్దలు ఎమ్.విజయకుమార్, జి.వెంకట్రావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై అప్రమత్తంగా ఉండాలి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - కోడూరు : కోడూరు మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని అధికారులు అప్రమత్తం కావాలని కోడూరు మండల జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ అధికారులకు సూచించారు. మంగళవారం కోడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు మండల జడ్పిటిసి మాట్లాడుతూ రామకష్ణాపురం, ఇరాలి, ఊటగుండం, బసవవానిపాలెం, హంసలదీవి పాలకాయతిప్ప గ్రామాలలో వీలైనంత త్వరగా మంచినీటి చెరువులను నింపాలన్నారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. ఈ విషయంపై స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్ గణాంతక లెక్కల

ప్రకారం ఒక్కొక్కరికి రోజుకి 15 లీటర్ల చొప్పున నీరు అందించ లేనప్పుడు మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని ప్రస్తుతం నీటి సరఫరా బాగానే ఉందని సమాధానం ఇచ్చారు. అనంతరం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి మండల ప్రజల ఆరోగ్య సమస్యలపై వైద్యులుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు ,వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జగన్‌తో అభివృద్ధి సాధ్యం

యువనేత సింహాద్రి వికాస్

ప్రజాశక్తి - ఘంటసాల : రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం, అభివద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు, యువనేత సింహాద్రి వికాస్ అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల గోటకం ఏ, బీ కాలనీలు, క్రిస్టియన్ పేటలో ఎమ్మెల్యే రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్, కుమార్తెలు నిశ్చల, డాక్టర్ సజన, అల్లుడు డాక్టర్ రంగనాథ్ లు ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. వికాస్ మాట్లాడుతూ మనందరి జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించిన వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కుల మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాక గ్రామసచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే

ప్రభుత్వ సేవలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్ బాబుకు, బందరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు పవిత్రమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కష్ణ, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైఎస్సార్ సేవాదళ్, పబ్లిసిటీ, వీవర్స్, యూత్, రైతు విభాగాల అధ్యక్షులు దిరిశం పిచ్చేశ్వరరావు, గోనెపాటి పిచ్చేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం, మున్సిపాలిటీ ప్రజలు, బంగారం దుకాణం యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్య నారాయణ తెలిపారు. సోమవారం రాత్రి కంచికచర్లలో గుర్తుతెలియని దొంగలు చొరబడి బంగారు దుకాణం దోచు కున్నారని కొన్ని రోజుల క్రితం విస్సనపేట బంగారు దుకాణం లో చోరీకి ప్రయత్నించారని అన్నారు. షాపు యజమానులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరూ

భయపడవలసిన అవసరం లేదన్నారు. సిసి కెమెరాలతో అప్రమత్తంగా ఉండాలని, మీ షాప్‌లోని అలారాలు రాత్రి వాచ్‌మెన్‌లను అప్రమత్తం చేయాలన్నారు.పటిష్టమైన తాళాలు పటిష్టమైన లాకర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రిపూట డిస్‌ప్లేలో ఆభరణాలు వదలొద్దన్నారు. ఏమైనా సమాచారం ఉంటే 9440627084 మొబైల్ నంబర్‌కు సంప్రదించాలన్నారు.

శోభనాద్రిపురంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ న్యూస్ : నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి అస్తి నష్టానికి కారణమైన ఘటన బాపులపాడు మండలం శోభనాద్రిపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఫైర్ ఆఫీసర్ గరికపాటి రామ్మోహనరావు తెలిపిన వివరాల ప్రకారం వీరవల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్తను తగులబెట్టి వదిలివేయడంతో గాలికి నిప్పురవ్వలు ఎగిసిపడి పక్కనే గల శోభనాద్రిపురం గ్రామ పరిధిలోని అయిల్పామ్ తోటకు వేసిన కంచెకు నిప్పంటుకుంది. స్థానికుల సమాచారం మేరకు

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఫైర్‌ఆఫీసర్ తన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. స్థానికుల సమాచారం మేరకు రూ.15వేల అస్తినష్టం జరిగినట్లు అంచనా వేసినట్లు ఫైర్ ఆఫీసర్ రామ్మోహనరావు తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం స్థానిక గంధం అపార్ట్‌మెంట్స్‌లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు, నివారణ చర్యల అవగాహన కల్పించారు. అపార్ట్‌మెంట్ వాసులకు ప్రత్యక్షంగా అగ్ని ప్రమాదాన్ని అవరోధించటం పట్ల పలు సూచనలు చేశారు. ఒక వంట గ్యాస్ ప్రమాదం సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలో మహిళలకు ప్రయోగం చేసి చూపించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన కరపత్రాలను పంపిణీ శారు. ఈ ప్రయోగ కార్యక్రమంలో అగ్నిమాపక ఆఫీసర్ బి.నానిక, అగ్నిమాపక సిబ్బంది అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో సమ్‌థింగ్ డీప్లి హిడెన్ ఆన్ మెటా కాగ్నిషన్ అనే అంశంపై ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మైండ్ యువర్ ఫాంటమ్స్ సిఇఒ ఎల్.జయచంద్ర రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి తన ఆలోచనల గురించి ఆలోచించుకోవడం, తన నిర్ణయాల గురించి విపులంగా విశ్లేషించుకోవాలని అన్నారు. ఎదుటి వ్యక్తి ఎలాంటి వాడో తెలుసుకోకుండా గుడ్డిగా నమ్మి మన అభిస్తాన ఆలోచనలు బయట పెడితే వాటిని అదునుగా తీసుకొని మన భవిష్యత్తును నాశనం చేసే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిని సదస్సు ప్రతినిధి డాక్టర్ బి.మోహన్ గాంధీ మెమెంటో బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.కె అమీనాభి, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ టి.బాలకృష్ణ, వినోద్‌కుమార్, ఎ.సాయి దాత్రి, వి రజిని, టీ కుందన, డి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి : బాలశౌరి

ప్రజాశక్తి - అవనిగడ్డ : బందరు పార్లమెంటు అవనిగడ్డ అసెంబ్లీ పరిధిలోని అన్ని వర్గాల సమగ్ర అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తామని జనసేన బందరు పార్లమెంటు అభ్యర్థి అవనిగడ్డ జనసేన

అసెంబ్లీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మండలి బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ ఇంటి వద్ద మీడియాతో బాలశౌరి మాట్లాడుతూ గతంలో 2004 లో తాను తెనాలి పార్లమెంటు సభ్యుడిగా అవనిగడ్డ శాసనసభ్యులుగా బుద్ధ ప్రసాద్ ఉండి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు కష్ణ డెల్టాను సుసంపన్నం చేసి పోలవరం ప్రాజెక్టు సాధన అధ్యయంగా ఇప్పుడు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైను రానున్న ఐదేళ్లలో సహకారం చేస్తామన్నారు. ఎదురుమండీ ఏటి మొగ బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్తు రాయితీని పునరుద్ధరించి ఆక్వా రంగంలో మునుపటి వెలుగులు తెస్తామన్నారు. సందర్భంగా ఆవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపీపీ ది డ్ల ప్రసాద్ జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యక్షుడు మతి వెంకటేశ్వరరావు పరుచూరి సుభాష్ చంద్రబోస్ కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

'ఉషారామ'లో ప్రాజెక్ట్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - ఉంగుటూరు : విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రయోగాత్మక సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రయోగ శాలలు ఉపయోగ పడతాయి అని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ కెపిఎన్‌వి.సత్యశ్రీ అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ ఈ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు రూపొందించిన వాటిల్లో దీప్ లెర్నింగ్ , మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్ కు సంబంధించిన వివిధ అంశాలు అయిన క్రానిక్ డిసీజెస్ ఇమేజ్ క్లాసిఫికేషన్ అను అంశాల పైన (38) వివిధ ప్రాజెక్ట్ అప్లికేషన్ ప్రొటోటైప్‌ను రూపొంందించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సత్యశ్రీ మాట్లాడుతూ ప్రపంచ స్రుజనాత్మకత ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా ఉషారామ కళాశాలలో ఈ ప్రయోగాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కె రాజశేఖర్ రావు, ప్రిన్సిపాల్ జి వి కె ఎస్ వి ప్రసాద్ , డీన్ ఆఫ్ అకాడమిక్స్ సి హెచ్ శాంతిరాణి, ఇతర విభాగ అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు ప్రాజెక్టు ప్రదర్శనలను ఆసక్తి గా తిలకించారు. ప్రాజెక్టు ఎక్స్పో పర్యవేక్షకులు గా డాక్టర్ బి వి ప్రవీణ్ కుమార్, ఎం సాంబశివరావు, టి.నాగ మౌనిక వ్యవహరించారు.

పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరంలో 4,000 మంది మున్సిపల్ కార్మికులకు మార్చి నెల జీతాలు, బకాయిలు, ఫిబ్రవరి మాసంలో రావలసిన హెల్త్ అలవెన్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేనియెడల కార్మికులు ఆందోళన పోరాటాలు చేస్తామని సిఐటియు పశ్చిమ నగర ఉపాధ్యక్షులు కార్పొరేటర్ బి.సత్యబాబు హెచ్చరించారు. కాళేశ్వరావు మార్కెట్ మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. మార్చిలో జీతాలు ఏప్రిల్ 17 వచ్చినా నేటికీ విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. పండుగలు కూడా చేసుకోలేక పస్తులు పడవలసి వస్తుందని తెలిపారు. ఆదివారం పూర్తి సెలవులు కూడా అమలు కాకుండా కార్మికుల హక్కులు హరించడం సరికాదన్నారు. ఇప్పటికే ఈ సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కమిషనర్ స్పందించి కార్మికుల జీతాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.కొండ సుబ్బారావు, రవణమ్మ , లక్ష్మి పాల్గొన్నారు.

ఓట్లు అభ్యర్థించిన వెలంపల్లి సతీమణి

ప్రజాశక్తి - అజిత్‌సింగ్ నగర్ : వైసిపి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస రావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వెలంపల్లి సతీమణి శ్రీ వాణి, 58వ డివిజన్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ శ్రీనివాస్ రెడ్డితో కలిసి స్థానిక సింగినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి వెలంపల్లి శ్రీనివాసరావును ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవ నర్సింహారావు, ఎమ్మెల్సీ రుహుల్లా తదితర కుటుంబ సభ్యులు 60వ డివిజన్ ఇన్‌ఛార్జ్ బెవర నారాయణతో కలిసి స్థానిక వాంబె కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించారు. గడపగడపకు వెళ్లి నవరత్నాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి రామకృష్ణ, వెల్లంపల్లి కామాక్షి దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు 60వ డివిజన్ వైసిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడుకునేందుకు కమ్యూనిస్టులను గెలిపించాలి

- సిపిఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : మతసామ రస్యాన్ని కాపాడు కునేందుకు, లౌకిక రాజ్యాంగాన్ని రక్షించు కునేందుకు కమ్యూ నిస్టులను గెలిపిం చాలని ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు కోరారు. ఆయన మంగళవారం స్థానిక 54వ డివిజను వించిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందన్నారు. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ వంటి లౌకిక పార్టీలతో కూడిన ఇండియా వేదికను గెలిపించాలని కోరారు. స్థానిక సమస్యలపై సమగ్ర అవగాహన కలిగిన తనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కంకి, కొడవలి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబశివ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి

విజయవాడ కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ పి.రవివర్మ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని విజయవాడ కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ పి.రవివర్మ సూచించారు. పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించిన మాగ్నోవా 2కె 24 మెగా ఈవెంట్‌లో రవివర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ అభివృద్ధి అనేది హార్డ్‌వర్క్‌తోనే సాధ్యమవుతుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించాలన్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ రాబోయే 25 ఏళ్ళలో తొమ్మిదింతలు పెరుగుతుందని గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఈ క్రమంలో యువతకు ఉద్యోగ అకాశాలు అపారంగా ఉండబోతున్నాయన్నారు. వాటిని అందిపుచ్చుకోవాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి కె.వి.రమేష్ చంద్ర మాట్లాడుతూ, మాగ్నోవా 2కె24 మెగా ఈవెంట్ పోటీల నిర్వహణ కారణంగా విద్యార్థుల ప్రతిభ మరింత ఇనుమడింజేసిందని పేర్కొన్నారు. ఈవెంట్‌లో మాస్టర్ మైండ్స్ (యంగ్ మేనేజర్), బిజ్‌బ్లాస్ట్(బిజినెస్ ప్లాన్), బిజినెస్ బ్రెయిన్ బాటిల్ (బి క్విజ్), మార్కెట్ మేకర్స్, మిస్టర్ అండ్ మిస్ మాగ్నోవా, ఐపీఎల్ ఆక్షన్, నెల్స్ రీల్ ఇట్(రీల్ మేకర్) వంటి 7 అంశాల్లో విద్యార్థుల మధ్య పోటీలు జరిగాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి 300కి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారని తెలిపారు. అనంతరం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో పోటీల్లో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మిస్టర్ అండ్ మిస్ మాగ్నోవాతో పాటు పీబీ సిద్ధార్థ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రెట్టించిన ఉత్సాహంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ మాగ్నోవా ఈవెంట్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాగ్నోవా ఈవెంట్ ఆర్గనైజర్స్ కె.విజయ్, కె.శ్రీనివాసులు, పి.కిషోర్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యాపారులకు ప్రోత్సాహంగా యూటిఐ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వ్యాపారస్తులకు అనువైన విధంగా వారికి ప్రోత్సాహకరంగా ఉండేందుకుగాను యూటీఐ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ ద్వారా వివిధ క్యాప్ ఫండ్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎం.ఎస్.ఆర్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్టర్లకు ఆర్థికంగా ప్రయోజనం కలిగించేలా నాణ్యమైన వ్యాపారస్తులకు ఇన్వెస్ చేస్తున్నట్లు తెలిపారు. యూటీఐ మ్యూచువల్ ఫండ్ అందిస్తున్న ఈఫండ్ దీర్ఘకాలిక కోణంలో ఆలోచించినట్లయితే వ్యాపారాభివృద్ధికి అనువైన విధంగా ఉంటుందని తెలిపారు. యూటీఐ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ ప్రదానంగా పెట్టుబడి దోరణులు ప్రదానంగా నాణ్యత, వృద్ధి, వాల్యుయేషన్ అనే మూడు అంశాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. సుదీర్ఘకాలం పాటు పటిష్టమైన వృద్ధిని సాధించగలిగే సత్తా కలిగి ఉండి నైపుణ్యాలను అందించగల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో పనిచేసే వ్యాపారాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.

'గురుకుల'లో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తబిత తెలిపారు. జూనియర్ ఇంటర్ లో 76.6 శాతం సీనియర్ ఇంటర్‌లో 86.3 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో మిర్యాల సుస్మిత 956/1000, బైపిసి విభాగంలో 945/1000 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో డి.రవిత్రేణి 450/470, ఎస్ రిషిత 413/440 మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

మహిళా హక్కులకోసం పోరాడేది కమ్యూనిస్టులే

మాట్లాడుతున్న శ్రీదేవి

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : మహిళా హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలోని మహిళలతో మంగళవారం మహిళ హక్కులు- ఎన్నికల పాత్ర అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ బూర్జువా పార్టీలు మహిళలను పావుగా వాడుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థికి ఓటేసి గెలిపిస్తే మహిళల హక్కుల కోసం పోరాడే వ్యక్తులకు మనం ఓటు వేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డివిజన్ నాయకురాలు షకీలా, తదితరులు పాల్గొన్నారు.

నాని, ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదలకు ప్రభుత్వం అండగా ఉండాలన్నా... పేదల పిల్లలు బాగా చదువుకోవాలన్నా..మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని విజయవాడ ఎంపి, వైసిపి ఎంపి అభ్యర్థి కేశినేని నాని అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో కలిసి కేశినేని నాని మంగళవారం 52వ డివిజన్ ఇన్‌ఛార్జ్ తంగేళ్ల పూర్ణచంద్రరావు(రాము) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ సీఎం జగన్ ఇంటింటికీ అందించిన సంక్షేమ పథకాలు, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చేసిన అభివద్ధి వల్ల పశ్చిమ నియోజకవర్గ ప్రజలు తమకు అపూర్వ స్వాగత పలుకుతున్నారని తెలిపారు. ఇక్కడే పుట్టి, పెరిగిన వ్యక్తి, స్థానిక ప్రజలు తెలిసిన వ్యక్తి, కార్పొరేటర్‌గా, సీఎం జగన్ ఆశీస్సులతో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా చేసిన వ్యక్తి ఆసిఫ్‌ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఆసిఫ్ మాట్లాడుతూ ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. బ్యాంకులను మోసం చేసిన అభినవ విజయ్ మాల్యా అయిన సుజనా చౌదరి ఎన్నికల సమయంలో వచ్చి గ్రాఫిక్స్‌ను చూపించి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తు న్నారన్నారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్లు చలపతిరావు. హర్షద్, ఇర్ఫాన్, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు. విశ్వనాథ రవి. బిసి డైరెక్టర్లు డేరంగుల రమణ. ఎస్సీ జిల్లా అధ్యక్షుడు శరత్ బాబు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

పెనమలూరు వైసిపి ఎన్నికల ఇన్చార్జిగా ఆకుల

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పెనమలూరు శాసనసభ నియోజకవర్గ వైసిపి ఎన్నికల ఇన్‌ఛార్జిగా వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్‌కుమార్ నియమితులయ్యారు. తన నియామకం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, కృష్ణ, గుంటూరు జిల్లాల వైసిపి ఎన్నికల ఇన్‌ఛార్జ అయోధ్య రామిరెడ్డి, రాష్ట్రమంత్రి జోగిరమేష్‌కు ఆకుల శ్రీనివాస్ కుమార్ మంగళవారం ధన్యవాదాలు తెలిపారు.

నేడు సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి , వన్ టౌన్ : శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. మంగళవారం కొత్తపేట రామాలయం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్య నారాయణ, కార్యదర్శి మరుపిళ్ల హనుమంత రావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, ఉన్నారు. శ్రీరామనవమి వేడుకల ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ దేవస్థానంలో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. శ్రీరామ నవమి రోజు బుధవారం ఉదయ 10.00 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం ఉంటుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు తెలిపారు.

కనీస పెన్షన్ ఇవ్వని బిజెపి, దాని మిత్రపక్షాలకు ఓటు వేయొద్దు

ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కమిటీ పిలుపు

విజయవాడ : 14వ తేదీన బిజెపి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్ల సమస్యల పరిష్కారనికి ఒక్క మాట కూడా చెప్ప లేదని, ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కమిటీ నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఇది బిజెపికి పెన్షనర్లు, ఉద్యోగులు, కార్మికుల పట్ల ఉన్న తీవ్రమైన వ్యతిరేకతను తెలియ చేస్తుందన్నారు. 10 సంవత్సరాలుగా ఎన్ని ఆందోళనలు చేసి వినతిపత్రాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇపిఎస్ పెన్షనర్లు కనీస పెన్షన్ రూ.వెయ్యితో ఎలా బతకాలన్నదే ప్రశ్న అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బిజెపి, ఎన్‌డిఎ అధికారంలోకి వస్తే రాబోయే రోజుల్లో వద్దులు, పెన్షనర్లు అర్థాకలితో బిక్షాటన చేసి బతకాల్సిందే అని మండిపడ్డారు. పేదలకు ఉపయోగకరమైన పాసింజర్ రైళ్లు లేకుండా చేసి ఖరీదైనా బుల్లెట్, వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టి చివరకు రైల్వేలను అదాని, అంబానిలకు అప్పచెప్పాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రకటన విడుదల చేసినవారిలో ఎన్‌ఎ శాస్త్రి, కె.సత్తిరాజు ఎపిఆర్‌పిఎ అధ్యక్ష, కార్యదర్శులు ఉన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.